# కేసీఆర్ పాలనలో కులవృత్తులకు జీవం

## మరోసారి మీ ఆడబిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలి: మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్తుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుందని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్‌లోని మాయగార్డెన్‌లో ఎరుకల ఆత్మీయ సమ్మేళనానికి పద్మాదేవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు కులవృత్తులను విస్మరించాయని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కులవృత్తులపై ఆధారపడి జీవించే వారికి సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. ఎరుకల కులస్తులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పందుల పెంపకానికి నిధులను కేటాయించిందని, కులస్తులు సొసైటీగా ఏర్పడి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోసారి ఆడబిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని ఆమె కోరారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో వివరాలను గ్రామాల్లో అర్థమయ్యే రీతిలో వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, కౌన్సిలర్ ఆంజనేయులు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు భిక్షపతి, జిల్లా, మండలాల ఎరుకల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


ఎరుకల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి, హాజరైన ఎరుకల కులస్తులు

## 11న మాదిగల విశ్వరూప మహాసభ

మెదక్ అర్బన్, నవంబర్8: హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 11వ తేదీన జరిగే 'మాదిగల విశ్వరూప మహాసభ'ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో బుధవారం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ జరిగే 'మాదిగల విశ్వరూప మహాసభ'కు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నారని, పెద్ద ఎత్తున్న మాదిగలు, మాదిగ ఉపకులాల మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.


మెదక్: మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఇంటింటా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 8: నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పని చేసే మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 15, 30 వార్డుల్లో ఇంటింటా ముమ్మర ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టకాలం తప్పదని, అభివృద్ధికి పాటుపడే పద్మక్కను భారీ మెజార్టీతో గెలిపించాలను కోరారు. ఈ ప్రచారంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెర్క కిషన్, బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, బాలరాజ్, పాపయ్య, జగదీశ్, యాదగిరి, శంకర్, మల్లేశం, గోపాల్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.


మెదక్: ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

- మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 8: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి శ్రీరామ రక్ష అని, మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్ సుంకయ్య, మాజీ కౌన్సిలర్లు శ్రీధర్‌యాదవ్, చంద్రకళ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గంగాధర్, కృష్ణాగౌడ్ తదితర బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ. అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరికీ క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ బీఆర్ఎస్‌కు అండగా నిలువాలని కోరారు. పద్మాదేవేందర్‌రెడ్డి విజయం కోసం నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకలు దుర్గప్రసాద్, నిఖిల్, భూషణం, కిరణ్, జుబేర్, సున్నం నరేశ్, అజ్గర్‌అలీ, మల్లేశం, ఎంఐఎం నాయకుడు అరీఫ్ అమ్జద్ తదితరులు పాల్గొన్నారు.


రామాయంపేట: బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం, బలగం

- మెదక్ ఎమ్మెల్యేగా పద్మాదవేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషిచేయాలి
- బీఆర్ఎస్ ఎన్నికల ఆత్మీయ సమ్మేళనంలో పరిశీలకుడు 'సుడా' చైర్మన్ రవీందర్‌రెడ్డి

రామాయంపేట, నవంబర్ 8: బీఆర్ఎస్ పార్టీకి వెన్నెముక పార్టీ కార్యకర్తలేనని, అభ్యర్థి గెలువాలంటే కార్యకర్తలు కృతనిశ్చయతో పనిచేస్తే గెలువడం ఇబ్బంది కాదని రామాయంపేట బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రామాయంపేట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పట్టణ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం, బలగం అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మెదక్ ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచిన పద్మాదేవందర్‌రెడ్డి ఈ మారు కూడా కచ్చితంగా గెలిచే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయని అన్నారు. తెలంగాణకు దేశంలోనే గొప్ప తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దక్కిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన తెలంగాణలోనే అమలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రామాయంపేట పట్టణాధ్యక్షుడు నాగరాజు, పురపాలిర చైర్మన్ జితేందర్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రం, పట్టణ కౌన్సిలర్లు యాదగిరి, గంగాధర్, కవిత, రాధాభవానీ, సుందర్‌సింగ్, డైరెక్టర్లు మర్కు దత్తు, రాజు యాదవ్, రామాయంపేట మాజీ సర్పంచ్, కో ఆప్షన్ సభ్యురాలు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సుపరిపాలన

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గంగాధర్‌రావు

చిన్నశంకరంపేట, నవంబర్8: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సుపరిపాలన సాధ్యమని, కేసీఆర్ మూడోసారి సీఎం అవ్వడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం చిన్నశంకరంపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గంగాధర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌కే సాధ్యమని, కాంగ్రెస్ బీజేపీ పార్టీను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా బీఆర్ఎస్ భారీ స్పందన వస్తుందన్నారు. ప్రతి ఒకరు బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిలా పనిచేయాలన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. ప్రచారానికి ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జంగరాయి గ్రామంలో జంగరాయి గిరిజన తండాలో ఏకే గంగాధర్‌రావు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ అంజిరెడ్డి, మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్, నాయకులు రాధాకిషన్‌రావు, రమేశ్‌రావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు

## పంట దిగుబడి అంచనా

చిన్నశంకరంపేట, నవంబర్8: పంటకోత ప్రయోగంతో పంట దిగుబడిని అంచనా వేయవచ్చని గణాంకాల అధికారి కృష్ణయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చందంపేటలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్‌తో కలిసి పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి రైతు పొలంలో ఐదు మీటర్ల పొడవు ఐదు మీటర్ల వెడల్పు స్థలంలో పంటను కోసం తూకం వేయగా 13 కిలోలు వచ్చాయని కృష్ణయ్య తెలిపారు.

## అకాల వర్షం.. తడిసిన ధాన్యం

కొల్చారం, నవంబర్ 8: కొల్చారం మండలంలో బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో వరి ధాన్యం తడిసింది. ఈ ఏడాది పుష్కలంగా వానలు కురవడంతో వరిపంట పెద్ద మొత్తంలో సాగైంది. నెల రోజుల నుంచి వరికోతలు ప్రారంభించగా, ధాన్యంను వరి కల్లాలు, రోడ్లపై రైతన్నలు ఆరబెట్టారు. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా అకాల వర్షం కురవడంతో ధాన్యం రాశులు చేస్తున్న తరుణంలోనే భారీగా కురవడంతో తడిసిపోయాయి.


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో మున్సిపల్ కమిషనర్, వ్యాయమ ఉపాధ్యాయులు

## ఇండోర్ గేమ్స్‌ను ప్రోత్సహించాలి

- మున్సిపల్ కమిషనర్ జానకీరామ్‌సాగర్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 8: టేబుల్ టెన్నిస్ లాంటి ఇండోర్ గేమ్స్‌ను ప్రోత్సహించాలని మున్సిపల్ కమిషనర్ జానకీరామ్‌సాగర్ అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఎంపికలు బుధవారం జిల్లా కేంద్రంలోని గుల్షన్‌క్లబ్‌లో మెదక్ జిల్లా టీటీ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కొక్కొండ ప్రభుతో కలిసి కమిషనర్ ప్రారంభించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి మెదక్ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆయన సూచించారు. ఎంపికైన క్రీడాకారులను ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేశ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మధు, పీటీఈల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, పీటీఈలు మమత, మహేశ్వరి, గుల్షన్‌క్లబ్ కార్యదర్శి శ్యామ్‌రావు, రిటైర్డు పీడీ ఆనందం అభినందించారు.

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే..**

**పురుషుల విభాగం:** అనీష్‌కుమార్, శ్రీనివాస్‌చారి, రవితేజ,

**మహిళల విభాగం:** సృజన (జడ్పీహెచ్ పాఠశాల కూచన్‌పల్లి), దీపిక, మౌనిఖ(టీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాల మెదక్)

**బాలుర విభాగం:** వర్షిత్ (జడ్పీహెచ్‌ఎస్ కూచన్‌పల్లి), నిఖిల్, నరేశ్ (సిద్ధార్థ్ కళాశాల, మెదక్)

## అక్రమ మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

- మెదక్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ నాగేశ్వర్‌రావు

మెదక్ అర్బన్,నవంబర్8: అక్రమంగా మద్యం నిల్వ చేసిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ నాగేశ్వర్‌రావు హెచ్చరించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో హవేళీ ఘనపూర్ మండల పరిధిలోని పోచమ్మరాల్ వద్ద బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా రెండు ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్న 5.715 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసులను నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సీఐ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ ఎస్ఐ నాగేశ్, సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.